ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.17.09.2025 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు దేశవ్యాప్తంగా స్వస్త్ నారి, సశక్త్ పరివార్ అభియాన్ 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ ప్రచారాన్ని ప్రారంభించారు.
2. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాక్ ఘర్షణను ఆపడానికి బయటి దేశాల జోక్యం ఉందనే వాదనలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు తోసిపుచ్చారు.
3. కొత్త జీఎస్టీ సంస్కరణలు పన్నులను తగ్గించడం ద్వారా రెండు లక్షల కోట్ల రూపాయల వరకు ప్రజాధనాన్ని ఆదా చేస్తాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
4. ఎన్నికల నిర్వహణ నియమాల ప్రకారం, electronic voting machine బ్యాలెట్ పేపర్ల రూపకల్పన ముద్రణలో స్పష్టత పెంపొందించడానికి ఎన్నికల సంఘం మార్గదర్శకాలను సవరించింది.

--------------------------

## EVE PM MP VISIT

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మధ్యప్రదేశ్‌లోని ధార్ నుండి దేశవ్యాప్తంగా స్వస్త్ నారి, సశక్త్ పరివార్ అభియాన్ 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ ప్రచారాన్ని ప్రారంభించారు. జిల్లాలోని భైంస్లా గ్రామంలో దేశంలోనే అతిపెద్ద పిఎం మిత్ర పార్కుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. మాతృ వందన యోజన కింద 15 లక్షలకు పైగా మహిళలకు ఆర్థిక సహాయం అందజేశారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల కోసం ఏర్పాటు చేసిన ఆది సేవా పర్వ్ అనే కార్యక్రమాన్ని కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు. స్వస్త్ నారి, సశక్త్ పరివార్ అభియాన్ కింద నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాల్లో మహిళలు తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని ప్రధానమంత్రి కోరారు.

**బైట్- పిఎం నారి శక్తి**

రాబోయే పిఎం మిత్ర పార్కుపై ధార్ జిల్లా ప్రజలను ప్రధానమంత్రి అభినందిస్తూ, ఇది రైతులకు యువతకు సువర్ణావకాశాలను తెస్తుందని  అన్నారు.

**బైట్ - పిఎం టెక్స్‌టైల్ పార్క్**

ఈ పండుగల సమయంలో కొనుగోలు చేసిన ప్రతిదీ భారత్ లోనే తయారు చేయాలని ప్రధానమంత్రి అన్నారు. వ్యాపారులు తాము విక్రయించే ప్రతి వస్తువుకు భారతీయ మూలం ఉండేలా చూసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**NSD**

**----------------------**

## HYDERABAD-LIBERATION DAY RAJNATH SINGH

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాక్ ఘర్షణను ఆపడానికి బయటి దేశాల జోక్యం ఉందనే వాదనలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు తోసిపుచ్చారు. ఉగ్రవాదులపై చర్యలు ఇంకా ముగియలేదని, ఇది కేవలం విరామం మాత్రమే అని అన్నారు. హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ లో నేడు జరిగిన అధికారిక కార్యక్రమంలో తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన రక్షణ మంత్రి, భారత్ తన భవిష్యత్తును తనే లిఖిస్తుందని ఎవరిని అనుసరించదని అన్నారు. భవిష్యత్తులో ఏదైనా ఉగ్రవాద దాడి జరిగితే 'ఆపరేషన్ సిందూర్' తిరిగి ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. కేంద్ర పర్యాటక సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, కేంద్ర బొగ్గు, గనుల మంత్రి జి కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బి సంజయ్ కుమార్ కూడా ఈ సందర్భంగా మాట్లాడారు. హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజా పాలన దినోత్సవం పేరుతో జరిగిన ఉత్సవ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కేంద్ర రిజర్వ్ పోలీసు దళాల కవాతును రక్షణ మంత్రి సమీక్షించి అధికారిక కార్యక్రమంలో గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఈ దినోత్సవాన్ని దేశభక్తి,  ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

**NSD**

---------------------

**PAK DEPUTY PM**

ద్వైపాక్షిక అంశాలపై మూడవ పక్షం మధ్యవర్తిత్వాన్ని భారత్ తిరస్కరించిందని పాకిస్తాన్ ఉప ప్రధాన మంత్రి ఇషాక్ దార్ అన్నారు. భారత్ తో సహా అన్ని పొరుగు దేశాలతో ఇస్లామాబాద్ స్నేహపూర్వక సంబంధాలను కోరుకుంటుందని కూడా ఆయన అన్నారు. అరబ్-ఇస్లామిక్ అత్యవసర శిఖరాగ్ర సమావేశం సందర్భంగా దోహాలో అల్ జజీరాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దార్ ఈ వ్యాఖ్యలు చేశారు.

**NSD**

---------------------

**FIN MINISTER - GST REFORMS**

కొత్త జీఎస్టీ సంస్కరణలు పన్నులను తగ్గించడం ద్వారా రెండు లక్షల కోట్ల రూపాయల వరకు ప్రజాధనాన్ని ఆదా చేస్తాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. విశాఖపట్నంలో ఈరోజు జరిగిన వస్తు సేవల పన్ను విధానంలో చేపట్టిన తదుపరి తరం సంస్కరణలను ప్రజలకు చేరువ చేసేందుకు అవగాహన కోసం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, 5% 18% లతో కొత్త రెండు-స్లాబ్ పన్ను విధానం పేద మధ్యతరగతికి ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రజలపై వారి రోజువారీ నిత్యావసరాలు వారు కాంక్షించే వస్తువులపై భారాన్ని ఎలా తగ్గిస్తుందో కేంద్ర మంత్రి వివరించారు. వ్యవసాయ ఆధునీకరణను ప్రోత్సహించే వ్యవసాయ సంబంధిత వస్తువులపై పన్నులను తగ్గించడం ద్వారా రైతుల ఆదాయాలను కూడా ఈ సంస్కరణలు పెంచుతాయని ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. MSME లాంటి ఉద్యోగ సృష్టి రంగాలు కూడా తగ్గిన ఖర్చుల ద్వారా ప్రయోజనం పొందుతాయని, మెరుగైన అవకాశాలను అందిస్తాయని కేంద్ర మంత్రి అన్నారు.

**NSD**

---------------------

**REV. PM BIRTHDAY WISHES**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, యుకె మాజీ ప్రధాని రిషి సునక్ సహా అనేక మంది ప్రపంచ నాయకులు ఈరోజు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్ రష్యాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో నరేంద్ర మోదీ వ్యక్తిగత కృషిని కొనియాడుతూ పుతిన్ ప్రధానమంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు నరేంద్ర మోడీ తన మంచి స్నేహితుడు అని పేర్కొన్నారు పేర్కొన్నారు.. అంతకుముందు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా నరేంద్ర మోదీని అభినందించారు రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించడంలో ప్రధానమంత్రి మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు.

**NSD**

**----------------------**

**REV SL - PM BIRTHDAY**

ఇదిలా ఉండగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజును పురస్కరించుకుని శ్రీలంక అంతటా ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. కొలంబోలోని బోహ్రా సమాజం కొలంబోలోని బోహ్రా మసీదులో ప్రార్థన నిర్వహించి, ప్రధానమంత్రి మోదీ ఆరోగ్యం నిరంతర నాయకత్వం కోసం ఆశీస్సులు కోరుతూ ప్రార్థనలు చేశారు.

**NSD**

**----------------------**

**EC - EVM BALLOT PAPER**

ఎన్నికల నిర్వహణ నియమాల ప్రకారం, electronic voting machine బ్యాలెట్ పేపర్ల రూపకల్పన ముద్రణలో స్పష్టత, పఠన సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఎన్నికల సంఘం ఇప్పటికే ఉన్న మార్గదర్శకాలను సవరించింది. ఎన్నికల ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి, మెరుగుపరచడానికి ఓటర్ల సౌలభ్యాన్ని పెంచడానికి కమిషన్ గత ఆరు నెలల్లో తీసుకున్న

28 నిర్ణయాలకు అనుగుణంగా ఈ చర్య ఉంది. మార్గదర్శకాల ప్రకారం, EVM బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థుల ఛాయాచిత్రాలు రంగులో ముద్రిస్తారు. అభ్యర్థి ముఖం ఫోటో స్థలంలో మూడింట మూడు వంతులు ఆక్రమిస్తుంది, తద్వారా అభ్యర్థుల ఫోటోలు మరింత స్పష్టంగా కనబడుతుంది. అందరి అభ్యర్థుల పేర్లు ఒకే రకంగా ఉండడం కోసం NOTA సులభంగా చదవగలిగేలా ఒకే ఫాంట్ రకంలో ముద్రించడం జరుగుతుంది. ఈ విధంగా మెరుగుపరిచిన EVM బ్యాలెట్ పేపర్‌లను రాబోయే బీహార్ ఎన్నికలతో ప్రారంభించి ఉపయోగిస్తామని కమిషన్ తెలియజేసింది.

**NSD**

----------------------

**DAY WOMEN'S CRICKET - INDIA VS AUS**

మహిళల క్రికెట్‌లో, చండీగఢ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోని రెండవ వన్డేలో ఆస్ట్రేలియా కడపటి వార్తలు అదే సమయానికి 17 ఓవర్లలో 3 వికెట్లను కోల్పోయి 62 పరుగులు చేసింది. అంతకుముందు హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత్ జట్టు 49.5 ఓవర్లలో అన్ని వికెట్లను కోల్పోయి 292 పరుగులు చేసింది. ప్రారంభ మ్యాచ్‌లో నిరాశపరిచే ఓటమి తర్వాత భారత్ జట్టు సిరీస్‌ను 1-1తో సమం చేయాలని చూస్తోంది.

**NSD**

----------------------

**BIHAR COURT ORDER**

కృత్రిమ మేధను ఉపయోగించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని, ఆయన దివంగత తల్లిని అవమానకర రీతిలో చిత్రీకరించి బీహార్ కాంగ్రెస్ పోస్ట్ చేసిన వీడియోను అన్ని సామాజిక మాధ్యమం వేదికల నుండి తొలగించాలని పాట్నా హైకోర్టు ఈరోజు ఆదేశించింది. గోప్యత, గౌరవం ఒక వ్యక్తి ప్రాథమిక హక్కులలో భాగమని పేర్కొంటూ వీడియో ప్రసారణలను నిలిపివేయాలని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి పిబి బజంత్రి, జస్టిస్ అలోక్ కుమార్ సిన్హాలతో కూడిన ధర్మాసనం సామాజిక మాధ్యమాలను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**NSD**

---------------------

**IMD-WEATHER**

అరుణాచల్ ప్రదేశ్, బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్  సిక్కింలలోని కొన్ని ప్రదేశాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అదే సమయంలో, ఆంధ్రప్రదేశ్, అస్సాం, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, కర్ణాటక, కేరళ, గోవా, మహారాష్ట్ర, తమిళనాడులోని కొన్ని ప్రాంతాలు పుదుచ్చేరి, కారైకల్, తెలంగాణ, ఉత్తరాఖండ్  వాయువ్య ఉత్తరప్రదేశ్‌లోని తారై ప్రాంతంలో కూడా రోజంతా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. అస్సాం, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, తెలంగాణ  ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

---------------------

**Asia CRICKET:**

ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా దుబాయ ఇంటర్ నేషనల్ క్రికెట్ స్టేడియంలో రాత్రి జరిగే గ్రూప్ ఏ మ్యాచ్లో పాకిస్తాన్ యునైటెడ్ అరబ్ ఏమిరేట్ తో తలపడుతుంది. రాత్రి 8 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది.

**NSD**

---------------------

**DAY WOMEN'S CRICKET - INDIA VS AUS**

In Women's cricket, India were __ for __ in __ overs a short while ago in the second ODI of three match series against Australia in Chandigarh. India, led by the captain Harmanpreet Kaur, is eager to bounce back after a disappointing loss in the opening match, as they look to level the series 1-1.Australia, under the leadership of Alyssa Healy,

secured a convincing 8-wicket win in the first ODI , and lead the series 1-0.

This series holds significant importance for both teams as they gear up for the upcoming ICC Women's ODI World Cup 2025, which kicks off on September 30th co-hosted by India and Sri Lanka.

## IMD-WEATHER

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over Arunachal Pradesh, Bihar, East Uttar Pradesh, West Bengal and Sikkim today. Meanwhile, Parts of Andhra Pradesh, Assam, Meghalaya, Chhattisgarh, Jharkhand, Karnataka, Kerala, Goa, Maharashtra, Tamil Nadu Puducherry, Karaikal, Telangana, Uttarakhand and Tarai region of Northwest Uttar Pradesh are also expected to receive heavy rainfall throughout the day. The Weather department further predicted thunderstorms and lightning in parts of the Assam, Meghalaya, Chhattisgarh, Andhra Pradesh, Gujarat, Karnataka, Kerala, Lakshadweep, Madhya Pradesh, Maharashtra, Nagaland, Manipur, Mizoram and Tripura, Telangana and Uttar Pradesh.

## EC - EVM BALLOT PAPER

The Election Commission has revised the existing guidelines under the conduct of elections rules, for the design and printing of EVM Ballot Papers to enhance their clarity and readability. The initiative is in line with the 28 initiatives taken by the commission in the past six months to streamline and improve election processes and enhance convenience for voters. As per the guidlines, the photographs of candidates will be printed in colour on the EVM Ballot Paper and the candidate's face will occupy three-fourths of the photo space for better visibility. To ensure uniformity, the names of all candidates and NOTA will be printed in the same font type for easy readability. The Commission informed that the upgraded EVM Ballot Papers will be used in the upcoming elections, starting with Bihar. The Election Commission has written a letter to the Chief Electoral Officers of all States and Union territories in this regard. The commision instructed that the names of not more than fifteen candidates shall be arranged on

one sheet of a ballot paper and NOTA option will come after the last name of the panel.

**EVE PM MP VISIT**

Prime Minister Narendra Modi today launched the nationwide Swasth Nari, Sashakt Parivar Abhiyaan, and the 8th Rashtriya Poshan Maah camping from Dhar in Madhya Pradesh. The Prime Minister laid the foundation stone for the country's largest PM Mitra Park in the village of Bhainsla in the district. He also transferred financial assistance to over 15 lakh women under the Matru Vandana Yojana. He also inaugurated the Adi Seva Parv, a program for tribal areas in the state. The Prime Minister urged women to get themselves tested at the health camps being organized under the Swasth Nari, Sashakt Parivar Abhiyaan.'

**Bite- PM Nari shakti**

Congratulating the people of Dhar district on the upcoming PM Mitra Park, the Prime Minister said that it will bring golden opportunities for farmers and youth.

**Bite -PM textile park**

The Prime Minister said that everything purchased during these festivals should be made in India. He appealed to traders to ensure that everything they sell is of Indian origin.

**Bite--PM swdeshi**

The Prime Minister said that whatever you buy, it should be made in India. He appealed to the traders, saying that whatever you sell, it should be from your own country.

**HYDERABAD-LIBERATION DAY RAJNATH SINGH**

Defence Minister Rajnath Singh today rejected the claims of outside intervention to stop the Indo-Pak conflict following Operation Sindoor, saying the action against terrorists was not ended and it was only a pause.

Addressing the people of Telangana, at the official event marking Hyderabad Liberation Day today, from the Parade Grounds in Secunderabad, Raksha Mantri said India will write its own script of history and not follow anyone's script. He said 'Operation Sindoor' will resume if any terrorist attack took place in the future. Union Tourism and Culture Minister Gajendra Singh Shekavat, Union Coal, Mines Minister G Kishan Reddy and Union Minister of state for Home B Sanjay Kumar also spoke on the occasion. Telangana Chief Minister Revanth Reddy has hoisted the national flag at a different ceremonial programme in the name of Praja Palana Dinotsavam to mark the Hyderabad Liberation Day. The Raksha Mantri has reviewed the parade by Central Reserve Police forces and received the guard of honour at the official programme. The Day has been observed with patriotic fervour and enthusiasm across the state.

**BIHAR COURT ORDER**

The Patna High Court today directed the removal of the allegedly derogatory AI-generated video posted by the Bihar Congress which features Prime Minister Narendra Modi and his late mother from all social media platforms. A bench comprising Acting Chief Justice PB Bajanthri and Justice Alok Kumar Sinha passed the order directing the intermediaries (social media) to stop the circulation of the video citing that the right to privacy and dignity were part of fundamental rights of a person. The Bench said the video violates the fundamental right of a person citing the Supreme Court judgments like KS Puttaswamy, NALSA Foundation and Subramanian Swamy case.

**FIN MINISTER - GST REFORMS**

Union Finance Minister Nirmala Sitharaman has said that the new GST reforms will save the public around rupees two lakh crore by reducing taxes. Addressing the Outreach Programme on Next-Gen GST Reforms held in Visakhapatnam, today, the Union Minister detailed how the new two-slab tax system of 5% and 18%, reduce the burden on people over their daily essentials and aspirational goods benefiting the poor and middle class to a

great extent. She further highlighted that the reforms will boost farmers' incomes, as well, by lowering taxes on agricultural related goods promoting farm modernisation. The Union Minister said, MSME and job-creating sectors will also benefit through reduced costs, providing enhanced opportunities. Sitharaman added that the GST reforms will enhance the purchasing power and contribute to the savings of common man across the country. Emphasising on the changes brought in she said, it reinforces Prime Minister Narendra Modi's vision and dream of achieving Viksit Bharat and Atma Nirbhar Bharat. Effective from September 22, 2025, the GST reforms simplify the tax structure and support economic growth. The Finance Minister expressed confidence that the historic tax overhaul will empower every citizen and strengthen India's economy. The event in Visakhapatnam focused on creating awareness and interaction around these landmark reforms.

## PAK DEPUTY PM

Pakistan's Deputy Prime Minister Ishaq Dar has said that India has rejected third-party mediation on bilateral issues. He also said that Islamabad seeks friendly relations with all neighbours, including Delhi. Mr. Dar made this remarks in an interview with Al Jazeera in Doha on the sidelines of the Arab-Islamic emergency summit

## REV. PM BIRTHDAY WISHES

Several world leaders, including Russian President Vladimir Putin, Israeli Prime Minister Benjamin Netanyahu and former UK Prime Minister Rishi Sunak, greeted Prime Minister Narendra Modi on his 75th birthday today. President Putin extended birthday greetings to Modi, praising his "great personal contribution to strengthening the partnership between India and Russia. Addressing PM Modi directly by his first name Narendra, the Israeli Prime Minister Benjamin Netanyahu called Modi as his good friend.